అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
సబ్ ఎడిటర్లు కావలెను.
ప్రారంభమైన అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రల ప్రజల అభిమానాన్ని చురగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డిస్క్, జిల్లా టాబ్లాయిడ్‌లలో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.
ఎడిటింగ్ నైపుణ్యంతో పాటూ ఆకర్షణీయంగా పేజీనేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్ ఫ్రం హోమ్ కల్పించబడును.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

సంపుటి-4 సంచిక-334 | హైదరాబాద్ | సంపాదకులు బి. అనిల్ కుమార్ | శనివారం 15, మార్చి 2025 | హైదరాబాద్ పేజీ: 16 వెల రూ. 6/-

ఆర్ఎస్ఎస్ కోసమే జమిలీ

హిందూత్వ సంస్థకు ఈ ఏడాదితో వందేండ్లు
సంఘ్ సుదీర్ఘ వాంఛను నెరవేర్చేందుకు మోడీ యత్నం

కేంద్రంలోని మోడీ సర్కారు వన్ నేషన్-వన్ ఎలక్షన్(ఓఎన్ఓఈ)పై తీవ్రంగానే శ్రమిస్తోంది. దీనిని ఎలాగైనా తీసుకురావాలని ప్రయత్నిస్తున్నది. ఇప్పటికే అటువైపుగా చర్యలు ప్రారంభించింది. ఇందుకు కావాల్సిన గ్రౌండ్‌వర్క్‌ను సిద్ధం చేసుకుంటోంది. ఇందులో భాగంగానే భారత మాజీ రాష్ట్రపతి రాంనాథ్ కోవింద్ నేతృత్వంలోని ఉన్నత స్థాయి కమిటీ, జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ)లను వేసింది. ఈ కమిటీలు చర్చలూ జరిపాయి. నివేదికలనూ అందించాయి. అయితే, బీజేపీ తాపత్రయమంతా దాని మాతృసంస్థ ఆర్ఎస్ఎస్ కోరికను తీర్చటం కోసమేనని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

అక్షర విజేత,న్యూఢిల్లీ:

వన్ నేషన్-వన్ ఎలక్షన్ అనేది సదరు హిందూత్వ సంస్థ వాంఛ అనీ, దానిని ఏ విధంగానైనా నెరవేర్చాలని మోడీ భావిస్తున్నారని అంటున్నారు. ప్రస్తుతం దేశంలో వన్ నేషన్-వన్ ఎలక్షన్ ప్రతిపాదన, దక్షిణాది మెడపై కత్తిని పెట్టే నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ, ఈ-ఓటింగ్ ప్రతిపాదన పునరుద్ధరణ, నకిలీ ఓట్ల స్కాం గురించి తీవ్ర చర్చ నడుస్తున్నది. మోడీ సర్కారు జమిలీ ఎన్నికలపై ప్రధానంగా దృష్టిని సారించింది. ఏకకాల ఎన్నికలనేది బీజేపీ మాతృ సంస్థ అయిన ఆర్ఎస్ఎస్ చిరకాల వాంఛ. దానికి అనుగుణంగానే మోడీ సర్కారు పని చేస్తున్నది. అంతేకాదు,ఈ ఏడాదిలో ఆరెఎస్ఎస్‌కు వందేండ్లు పూర్తి కానున్నాయి. ఈ నేపథ్యంలో దేశంలో వన్ నేషన్-వన్ ఎలక్షన్‌ను తీసుకొచ్చి ఆర్ఎస్ఎస్‌కు బహుమతిగా ఇవ్వాలని మోడీ ప్రభుత్వం యోచిస్తున్నది.

-మిగతా2లో

కిమ్ జోంగ్ ఉన్‌తో నాకు మంచి సంబంధాలు ఉన్నాయి

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్

అక్షర విజేత, హైదరాబాద్:

ఉత్తరకొరియా నియంత కిమ్ జోంగ్ ఉన్ గురించి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కిమ్ తో తనకు ఇప్పటికీ మంచి సంబంధాలు ఉన్నాయని ఆయన చెప్పారు. కానీ, కిమ్ ఒక అణుశక్తి అని వ్యాఖ్యానించారు. ఏం జరుగుతుందో చూద్దామని అన్నారు. నాటో సెక్రటరీ జనరల్ మార్క్ రుట్టేతో ఓవల్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మీడియా అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ ఆయన ఈ మేరకు వ్యాఖ్యానించారు.

-మిగతా2లో

వచ్చే నెల ఉద్యోగ విరమణ చేయనున్న సీఎస్ శాంతికుమారి !

అక్షర విజేత, హైదరాబాద్:

తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యాదర్శిగా ఉన్న శాంతికుమారి వచ్చే నెల 30న ఉద్యోగ విరమణ చేయనున్నారు. నూతన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎంపికపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే తన కసరత్తు ప్రారంభించినట్టు ముఖ్యమంత్రి కార్యాలయ వర్గాలు చెబుతున్నాయి.

-మిగతా2లో

నేడు ఆకాశంలో రుద్ర బింబం .. రంగులు మార్చనున్న చందమామ

- హోలీ రోజున బ్లడ్ మూన్ కనువిందు
- ఈస్టర్న్ టైమ్ జోన్‌లో సంపూర్ణ చంద్ర గ్రహణం
- అమెరికా, మెక్సికో, కెనెడాలో కనిపించిన గ్రహణం
- లైవ్ టెలికాస్ట్ చేసిన నాసా, వెబ్‌సైట్‌లోనూ స్ట్రీమింగ్

అక్షర విజేత, హైదరాబాద్:

హోలీ పండెగ రోజే సంపూర్ణ చంద్ర గ్రహణం ఏర్పడింది. కన్యారాశిలో ఏర్పడ్డ సంపూర్ణ చంద్రగ్రహణంగా పండితులు చెబుతుండగా.. 2022 తర్వాత ఇలాంటి ఘటన సంభవించడం ఇదే తొలిసారి అని అంతరిక్ష పరిశోధకులు చెబుతున్నారు. కాగా, 14వ తేదీన హోలీ పౌర్ణమి కూడా కావడం దీనికి మరింత ప్రాధాన్యత ఏర్పడింది. ఈస్టర్న్ టైమ్ జోన్ ప్రకారం శుక్రవారం తెల్లవారు జామున 2:26 నిమిషాలకు గ్రహణ కాలం ఆరంభమైంది. 3:31 నిమిషాలకు ముగిసింది. సుమారు 65 నిమిషాల పాటు భూమి నీడలోకి చంద్రుడు

-మిగతా2లో

గ్రూప్ 3 పరీక్షా ఫలితాలు విడుదల

అక్షర విజేత, హైదరాబాద్:

తెలంగాణ గ్రూప్-3 ఫలితాలను శుక్రవారం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ విడుదల చేసింది. ఈ సందర్భంగా జనరల్ ర్యాంకింగ్స్‌ను సైతం విడుదల చేసింది. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యాలయంలో ఫలితాలను చైర్మన్ బుర్రా వెంకటేశం శుక్రవారం విడుదల చేశారు. గ్రూప్-3లో పురుషుల్లో టాప్ ర్యాంకర్‌కు 339.24 మార్కులు మహిళా టాప్ ర్యాంకర్‌కు 325.15 మార్కులు వచ్చినట్లు తెలిపింది. మొదటి 36 ర్యాంకుల్లో ఒకే ఒక మహిళా అభ్యర్థి ఉన్నట్లు చెప్పింది.

-మిగతా2లో

అమ్మాయి వలలో పడి.. ఆర్మీ రహస్యాలు పాక్‌కు లీక్

అక్షర విజేత, హైదరాబాద్:

ఉత్తర ప్రదేశ్‌లోని ఫిరోజాబాద్‌లో ఉన్న ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో పనిచేస్తున్న రవీంద్ర కుమార్ అనే ఉద్యోగి అమ్మాయి వలలో పడి భారత్‌కు చెందిన సున్నితపు విషయాలను పాకిస్థాన్‌కు చేరవేస్తున్నట్లు తెలిసింది. దీంతో సదరు వ్యక్తిని, అతని సహాయకుడిని యూపీ యాంటీ%-%టెర్రరిజం స్క్వాడ్ అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. పాకిస్థాన్ కేంద్రంగా పనిచేస్తున్న హ్యాండ్లర్లతో రహస్య సైనిక సమాచారాన్ని పంచుకుంటున్నట్లు పోలీసులు పేర్కొంటున్నారు.

యూఎస్‌లో విమాన ప్రమాదం.. రెక్కలపైకి ఎక్కిన ప్రయాణికులు

అక్షర విజేత, హైదరాబాద్:

అమెరికాలో వరుస విమాన ప్రమాదాలు విమాన ప్రయాణికులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఫ్లైట్స్ కూలిపోవడం, మంటలు చెలరేగడం వంటి ఘటనలతో వణికిపోతున్నారు. తాజాగా యూఎస్ లో మరో విమాన ప్రమాదం చోటుచేసుకుంది. 172 మంది ప్రయాణికులతో వెళ్తున్న విమానంలో మంటలు చెలరేగాయి. దీంతో ప్రయాణికులంతా ప్రాణాలు అరచేతిలో

-మిగతా2లో

బాలికలే టార్గెట్‌గా కిలాడీ లేడీ అరాచకాలు

- కిడ్నాప్ చేసి డ్రగ్స్ ఇచ్చి మరీ అత్యాచారాలు
- ఓ బాలిక మిస్సింగ్ కేసుతో బయటపడిన ఘోరాలు

అక్షర విజేత, హనుమకొండ

ఓ బాలిక మిస్సింగ్ కేసుతో బాలికలపై జరుగుతున్న ఘోరాలు వెలుగు చూశాయి. గత కొంత కాలంగా ఓ మహిళ నాయకత్వంలో ఆరుగురు ముఠా సభ్యులు బాలికలపై అఘాయిత్యాలకు కీలకపాత్ర పోషిస్తున్నారు. అయితే ఈ ముఠాలో కీలకపాత్ర పోషిస్తున్న ఆ మహిళ ప్రస్తుతానికి

-మిగతా2లో

ఆర్ఎస్ఎస్ కోసమే జమిలీ

ధీరేంద్ర కె.ఝా కొత్త పుస్తకం " గోల్వాల్కర్ : ది మిత్ బిహైండ్ ది మ్యాన్, ది మ్యాన్ బిహైండ్ ది మెషిన్" ఇదే విషయాన్ని తెలియజేస్తున్నది. " శాసనసభ నుంచి వారి దైనందిన జీవితాల వరకు, ముస్లింల పౌర హక్కులను నిరాకరిస్తామనే గోల్వాల్కర్ వాగ్దానం నెరవేర్చే ప్రయత్నం సాగడం రాజకీయంగా, ముస్లిములను కనుమరుగు చేసేస్తున్నారు. గోల్వాల్కర్ ఆలోచనలకు, భారత్‌ను హిందూ రాష్ట్రంగా మార్చటం అనే ఆయన ఆర్ఎస్ఎస్ కోసం నిర్దేశించిన చారిత్రక విధికి అనుగుణంగా ఉండటం వల్లే ఇదంతా సంఘ్ పరివార్‌లో విస్తృత ఆమోదం పొందింది" అని వివరించారు. జమిలీ ఎన్నికలు ఆర్ఎస్ఎస్ రెండో చీఫ్ భావనలకు దగ్గరగా ఉంటుందని పేర్కొన్నారు. ఏకీకృత ప్రభుత్వ విధానానికి ఆయన బలమైన మద్దతుదారు అని వివరించారు. జమిలీ ఎన్నికలపై 2023, సెప్టెంబర్ 2న భారత మాజీ రాష్ట్రపతి రాంనాథ్ కోవింద్ నేతృత్వంలో ఉన్నత స్థాయి కమిటీ ఏర్పడింది. గతేడాది మార్చి 14న 18 వేల పేజీలతో కూడిన తన తుది నివేదికను ప్రస్తుత భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు రాంనాథ్ కోవింద్ సమర్పించారు. అయితే, మోడీ సర్కారు జమిలీ ఎన్నికల ప్రతిపాదనపై దేశవ్యాప్తంగా తీవ్ర వ్యతిరేకతే వచ్చింది. కాంగ్రెస్, సీపీఐ(ఎం)తో పాటు అనేక ప్రతిపక్ష పార్టీలు దీనిని వ్యతిరేకిస్తున్నాయి. ఇది భారత రాజ్యాంగ ప్రాథమిక నిర్మాణ సిద్ధాంతాన్ని ఉల్లంఘించటంలో పలు న్యాయపరమైన చిక్కులు తీసుకొస్తాయనీ, పరోక్షంగా అధ్యక్ష తరహా పాలనకు దారి తీస్తుందని పలు ప్రశ్నలను, అనుమానాలను లేవనెత్తాయి. ఇటీవల కేంద్ర ఎన్నికల కమిషనర్ (సీఈసీ)గా జ్ఞానేశ్ కుమార్‌ను ఏకపక్షంగా నియమించటం కూడా ఈ అనుమానాలకు బలాన్ని చేకూరుస్తున్నది. ఈయనకు కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో మంచి సంబంధాలు కూడా ఉండటం గమనార్హం. ఆర్ఎస్ఎస్ చిరకాల వాంఛ అయిన 'హిందూ రాష్ట్ర'ను దేశంలో తీసుకురావటానికి మోడీ సర్కారు ప్రయత్నాలు తీవ్రం చేస్తున్నది. ఈ ప్రక్రియ సాఫీగా సాగాలంటే సీఈసీగా తాము చెప్పినట్టు వినే వ్యక్తి ఉండాలని కేంద్రం భావించింది. ఇందులో భాగంగానే సీఈసీగా పదవి నుంచి దిగిపోయిన రాజీవ్ కుమార్ స్థానంలో జ్ఞానేశ్ కుమార్‌ను మోడీ తీసుకొచ్చారని విశ్లేషకులు అంటున్నారు. స్వతంత్ర రాజకీయ సంస్థగా ఉండాల్సిన ఎన్నికల సంస్థను కేంద్రంలోని మోడీ సర్కారు పలు సందర్భాలలో స్వేచ్ఛగా పని చేయనివ్వలేదనీ, పలు ఎన్నికల్లో ఎన్నికల సంఘం బీజేపీకి అనుకూలంగా పని చేసిందని ప్రతిపక్ష పార్టీలు పలు సందర్భాలలో ఆరోపణలు చేసిన విషయం విదితమే. ఓటర్ల జాబితాలో చేరికలు, తొలగింపులపై కూడా ప్రతిపక్షాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఇది అసలైన ప్రజాతీర్పుపై ప్రభావాన్ని చూపుతుందని అంటున్నాయి. జమిలీ ఎన్నికలు జరపాలంటే రాజ్యాంగ సవరణ లు అవసరం. ఇందుకు పార్లమెంటులోని ఉభయ సభల్లో కనీసం మూడింట రెండు వంతుల మెజారిటీ అవసరం. దీనిని సూపర్‌మెజారిటీ అంటారు. అంటే.. లోక్‌సభలో 362 మంది, రాజ్యసభలో 167 మంది సభ్యుల మద్దతు అవసరం ఉంటుంది. అయితే, కేంద్రంలోని బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వానికి అంత బలం లేదు. లోక్‌సభలో ఎన్డీఏకు 293 మంది సభ్యులే ఉన్నారు. అంతేకాదు, గతేడాది సెప్టెంబర్‌లో జమిలీ ఎన్నికల బిల్లును కేంద్ర క్యాబినెట్ ఆమోదించింది. అదే ఏడాది డిసెంబర్‌లో పార్లమెంటు ముందుకు బిల్లును తీసుకొచ్చింది. లోక్‌సభలో 269 మంది అనుకూలంగా, 198 మంది వ్యతిరేకంగా ఈ బిల్లుకు ఓటు వేశారు. దీంతో జమిలీ అసాధ్యమనీ, కావాల్సిన మెజారిటీని మోడీ సర్కారు సాధించలేకపోయిందని ప్రతిపక్ష పార్టీలు అంటున్నాయి.

బాలికలే టార్గెట్‌గా కిలాడీ లేడీ అరాచకాలు

పోలీసుల అదుపులో ఉంది. పోలీసులు విచారణ చేస్తున్నారు.

అరాచాకాలు జరుగుతుందిలా

హనుమకొండ జిల్లా దామెర మండలంలోని ఓ గ్రామానికి చెందిన ఓ కిలాడీ లేడీ వరంగల్, మిల్స్ కాలనీ పరిధిలో నివాసముంటోంది. డ్రగ్స్‌కు బానిసైన ఆ లేడీ తనతోపాటు డ్రగ్స్‌కు అలవాటు పడిన ఓ అమ్మాయి, నలుగురు యువకులతో కలిసి ఓ ముఠాగా మారారు. పాఠశాల బాలికలే లక్ష్యంగా ఈ కిలాడీ లేడీ వరంగల్లోని సంపన్నుల కాలనీలు, కార్పొరేట్ పాఠశాలల వద్ద రెక్కీ నిర్వహిస్తుంది. పాఠశాలకు వెళ్లివచ్చే సమయాల్లో ఎంపిక చేసుకున్న బాలికలతో మాటలు కలిపి వారికి దగ్గరవుతుంది. చనువు పెంచుకుని, కలివిడిగా ఉన్నట్టు నటించి బాలికలను కిడ్నాప్ చేస్తోంది. ఆ బాలికలకు మత్తు పదార్థాలు ఇచ్చి తన గ్యాంగ్ కు వారిని అప్పగిస్తోంది. కిలాడీ లేడీకి డబ్బు ఇచ్చే మానవ మృగాలు బాలికలు మత్తులో ఉండగా వారిపై అత్యాచారాలు చేసేవారు. బాలికలు పూర్తిగా స్పృహలోకి రాగానే సదరు కిలాడీ లేడీ గ్యాంగ్ వారిని ఎక్కడ నుంచి తీసుకొస్తుందో అక్కడే వదిలేసి వెళ్లిపోతారు.

ఇలా వెలుగులోకి వచ్చింది..

ఈ ముఠా దాదాపు ఏడాదిన్నరగా ఇలాంటి పనులు చేస్తూ పలువురు బాలికల జీవితాలను నాశనం చేసింది. కిడ్నాప్ చేసిన బాలికలను ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పలు ప్రాంతాలతో పాటు పక్కజిల్లాలకు కూడా తరలించినట్టు సమాచారం. అయితే వరంగల్ మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు రోజుల క్రితం ఓ బాలిక కనిపించకుండా పోగా కుటుంబసభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలోనే ఇంటికి చేరుకున్న బాలికను ఆరా తీయగా తనను ఓ మహిళ కిడ్నాప్ చేసి తీసుకెళ్లిందని, ఆ తర్వాత తనకేం జరిగిందో తెలియదని, స్పృహలోకి వచ్చాక వదిలేసి వెళ్లారని చెప్పింది. బాలికకు వైద్య పరీక్షలు నిర్వహించగా ఆమెకు డ్రగ్స్ ఇచ్చినట్టుగా తేలినట్లు సమాచారం. ఆ బాలిక చెప్పిన వివరాలు, ఆనవాళ్లు ఆధారంగా దర్యాప్తు చేపట్టిన పోలీసులకు సదరు కిలాడీ లేడీ గ్యాంగ్ చేస్తోన్న అరాచకాలు వెలుగులోకి వచ్చాయి. సదరు కిలాడీ లేడీని పోలీసులు తమ అదుపులోకి తీసుకున్నట్టు సమాచారం.

వచ్చే నెల ఉద్యోగ విరమణ చేయనున్న సీఎస్ శాంతికుమారి !

తనకు సన్నిహితంగా ఉండే మంత్రులతో పలు దఫాలు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎంపికపై సీఎం రేవంత్ సమాలోచనలు జరిపినట్టు తెలుస్తోంది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పదవికి సీనియర్ ఐఏఎస్‌లు అరవింద్ కుమార్, శశాంక్ గోయల్, రామకృష్ణారావు, జయేష్ రంజన్, వికాస్‌రాజ్ తదితరులకు అవకాశం ఉన్నా సీఎం రేవంత్ ఎవరి వైపు మొగ్గు చూపుతారన్నది ఆసక్తిని రేపుతోంది.వచ్చే మూడున్నరేళ్లు కీలకంగా భావిస్తున్న సీఎం రేవంత్ తనతో పోటీ పడి పనిచేసేవారినే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా నియమించే అవకాశం ఉన్నట్టు చెబుతున్నారు.

సంతోషల హరివిల్లు ఇంటింటా హోలీ సందడి

అక్షర విజేత నారాయణపేట/ధన్వాడ

ధన్వాడ మండల కేంద్రంలో యువత పెద్దలు హోలీ పండుగతో రంగుల్లో మునిగి తేలిన యువతి యువకులు వయసుతో సంబంధం లేకుండా ఉత్సాహంగా గంతులేశారు. ఒకరిపై ఒక రంగులు చల్లుకుంటూ ఆనందం లో మునిగితేలారు. కొంతమంది యువకులు డాన్స్ తో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా కొండన్న మాట్లాడుతూ హోలీ మన భారతదేశ సంస్కృతి సాంప్రదాయాలు లోతుగా పాతుకపోయిన శక్తివంతమైన పండగని చెడుపై మంచి విజయం సాధించిన రోజు అని ప్రజలు ప్రజలు ఉత్సాహంగా ఆనందంగా జరుపుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరేష్.మధుసూదన్. రామకృష్ణ.రవి(టిల్లు) .శ్రీనివాసులు.హర్షధ్.శివకుమార్.పవన్.నాగేష్. బాబు పాల్గొన్నారు.

భక్తుల జయ,జయ ధ్వానల మధ్య అంగరంగ వైభవోపేతంగా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి రథోత్సవం

అక్షర విజేత ,రాయికల్

వడ్డీ కాసుల వాడ,బ్రహ్మాండరూప,నిత్యరక్షక,ఆపన్ని వార, రత్నకిరీట,వెంకటరమణ గోవిందా! గోవిందా!అనేనామాలను స్మరిస్తున్న భక్తులచే నిత్యం పూజలందుకుంటున్న జగత్ రక్షకుడు కలియుగ దైవమైన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి రథోత్సవం ఇటిక్యాల గ్రామంలో అంగరంగ వైభవంగా జరిగింది. రాయికల్ మండలంలో ఇటిక్యాల గ్రామంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలలో భాగంగా (14 ఫిబ్రవరి 2025) ఫాల్గుణ మాస పౌర్ణమితిథి శుక్రవారం రోజున శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తులకు వేదమంత్రోచ్చారణలతో శాస్త్రోక్తంగా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించిన పిమ్మట మూర్తులను రథంలో ఆసీనులను చేసి భక్తులు గోవిందా గోవిందా జై శ్రీమన్నారాయణ జై శ్రీమన్నారాయణ స్మరిస్తూ భజనలు చేస్తూ, డప్పుచప్పుళ్ళు, మంగళ వాయిద్యాలు పిల్లల కేరింతల మధ్య అంగరంగ వైభవోపేతంగా రథోత్సవం జరిగింది.భక్తులు, యువకులు రథంను లాగుతూ పురవీధుల గుండాసాగి భక్తులందరికీ ఆ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి దర్శన భాగ్యం కలిగించారు. రథోత్సవ కార్యక్రమంలో వెంకటేశ్వర భజన మండలి భజన కీర్తనలు అందర్నీ ఆకట్టుకున్నాయి భక్తులకు తీర్థప్రసాదాలు ఆలయ అర్చకులు అందించారు. ఆలయ ధర్మకర్తలు వంశవర్ధన్ రావు ,విష్ణువర్ధన్ రావులు, ఆలయ కమిటీ సభ్యులు తోడుగా మల్లారెడ్డి నాగిరెడ్డి అనంతపురం చిన్న లింబాద్రిగౌడ్ కనపర్తి శ్రీనివాస్ చారి గంగాధర్ లక్ష్మయ్యలు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

గ్రూప్ 3 పరీక్షా ఫలితాలు విడుదల

మొదటి 50 ర్యాంకుల్లో నలుగురు మాత్రమే మహిళా అభ్యర్థులు ఉన్నారు. గ్రూప్-3 అభ్యర్థుల లాగిన్ ఐడీలతో లాగినై.. ఓఎంఆర్‌షీట్లు షీట్లు చూసుకోవచ్చని చెప్పింది. 2,49,557 మంది అభ్యర్థుల జనరల్ ర్యాంక్స్‌ని రిలీజ్ చేసింది. రాష్ట్రంలో మొత్తం 1,365 గ్రూప్-3 సర్వీసుల పోస్టుల భర్తీకి గతేడాది నవంబర్ 17, 18 తేదీల్లో గ్రూప్ -3 పరీక్ష నిర్వహించిన విషయం తెలిసిందే. పరీక్షలకు 5,36,400 మంది దరఖాస్తు చేయగా, 2,69,483 (50.24శాతం) మంది అభ్యర్థులు హాజరయ్యారు.

యూఎస్‌లో విమాన ప్రమాదం.. రెక్కలపైకి ఎక్కిన ప్రయాణికులు

పెట్టుకుని విమానం రెక్కలపైకి చేరుకున్నారు. ఈ ప్రమాదం అమెరికాలోని డెన్వర్ అంతర్జాతీయ విమానాశ్రయంలో చోటుచేసుకుంది. అమెరికన్ ఎయిర్‌లైన్స్ విమానంలో మంటలు చెలరేగిన తర్వాత భయానక వాతావరణం ఏర్పడింది.డెన్వర్ అంతర్జాతీయ విమానాశ్రయ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం..

గేట్ 38 వద్ద నిలిపి ఉంచిన విమానంలో మంటలు చెలరేగాయి. టార్మాక్ పైకి దట్టమైన నల్లటి పొగ ఎగసిపడింది. అయితే ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరుగలేదు. మంటలు అదుపులోకి వచ్చాయని, ఎవరికీ గాయాలు కాలేదని విమానాశ్రయ అధికారులు తెలిపారు. అమెరికన్ ఎయిర్‌లైన్స్ ఫ్లైట్ 1006లో ఇంజిన్ సంబంధిత సమస్యలు తలెత్తాయి. దీనిపై అధికారులు దర్యాప్తు ప్రారంభించారు. కాగా ఆ ఫ్లైట్ లో ఉన్న 172 మంది ప్రయాణికులు, ఆరుగురు సిబ్బంది విమానం నుంచి దిగి టెర్మినల్‌కు వెళ్లారు.

నేడు ఆకాశంలో రుద్ర బింబం .. రంగులు మార్చనున్న చందమామ

వెళ్లిపోయాడు. ఈ సమయాన్ని సూతక కాలంగా జ్యోతిష్య పండుతులు పరిగణిస్తున్నారు.

ఆ దేశాల్లోనూ కనిపించిన బ్లడ్ మూన్..

ఇక.. ఈ చంద్ర గ్రహణాన్ని బ్లడ్ మూన్‌గా సైంటిస్టులు పిలుస్తున్నారు. సంపూర్ణ గ్రహణ సమయంలో చందమామ పూర్తిగా ఎరుపు, ఆరెంజ్ మిశ్రమంలోకి మారడం కనిపించింది. ఈ రంగులు మారడం అనేది భూ వాతావరణ స్థితిగతులపై ఆధారపడి ఉంటుందని అంతరిక్ష పరిశోధకులు చెబుతున్నారు. కాగా, ఈ గ్రహణం భారత దేశంలో కనిపించలేదు. ఉత్తర అమెరికా, దక్షిణ అమెరికా, ఆఫ్రికా, పసిఫిక్ మహా సముద్రం తీర ప్రాంత దేశాల్లో మాత్రమే కనిపించిందని సైంటిస్టులు తెలిపారు అక్కడి ప్రజలు ఈ సంపూర్ణ చంద్ర గ్రహణాన్ని వీక్షించినట్టు తెలుస్తోంది. అలాగే, యూరప్, తూర్పు ఆసియాలోని కొన్ని ప్రాంతాల్లో పాక్షికంగా గ్రహణం కనిపించింది. అలస్కా, హవాయ్, కెనడా, మెక్సికో సహా అమెరికాలోని 50 రాష్ట్రాల్లో చంద్ర గ్రహణాన్ని స్పష్టంగా చూశారు. దక్షిణ అమెరికా పరిధిలోని బ్రెజిల్, అర్జెంటీనా, చిలీల్లోనూ కనిపించింది. పశ్చిమ యూరప్ రీజియన్‌లో స్పెయిన్, ఫ్రాన్స్, యూకే, ఆఫ్రికాలోని కేప్ వెర్డె, మొరాకో, సెనెగల్.. దేశాల్లో చంద్ర గ్రహణం కనువిందు చేసింది.

నాసా లైవ్ స్ట్రీమింగ్..

సూర్యుడు- భూమి-చంద్రుడు ఒకే సరళరేఖపైకి వచ్చినప్పుడు చంద్ర గ్రహణం సంభవిస్తుంది. భూమి నీడ పడినప్పుడు చంద్రుడు చీకట్లోకి వెళ్లిపోతాడు. దీన్ని చంద్ర గ్రహణంగా పిలుస్తారు. భూమి నీడ చంద్రుడిపై కొంతభాగమే పడినప్పుడు అది పాక్షిక చంద్ర గ్రహణం అవుతుంది. చంద్ర గ్రహణాన్ని ప్రత్యక్షంగా చూడొచ్చని, ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం లేదని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఈ గ్రహణాన్ని నాసా లైవ్‌లో టెలికాస్ట్ చేసింది. అధికారిక వెబ్ సైట్‌లో లైవ్ స్ట్రీమింగ్ అందుబాటులో ఉంది.

కిమ్ జోంగ్ ఉన్‌తో నాకు మంచి సంబంధాలు ఉన్నాయి

మన దగ్గర చాలా ఆయుధాలు ఉన్నాయని వాటి శక్తి చాలా ఎక్కువని ట్రంప్ చెప్పారు. మనం అణ్వాయుధాల సంఖ్యను తగ్గించగలిగితే అది గొప్ప విజయం అవుతుందని అన్నారు. అణ్వాయుధాలను తగ్గించాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఉత్తరకొరియా, ఇండియా, పాకిస్థాన్ వద్ద కూడా అణ్వాయుధాలు ఉన్నాయని అన్నారు. ట్రంప్ వ్యాఖ్యలు ఉత్తరకొరియా అణ్వాయుధాల విధానంలో ఎలాంటి మార్పునైనా సూచిస్తున్నాయా? అనే ప్రశ్నకు వైట్ హౌస్ అధికారి మాట్లాడుతూ ట్రంప్ తన తొలి పదవీకాలంలో చేసినట్టుగానే ఉత్తరకొరియాను అణ్వాయుధ రహితంగా చేస్తారని చెప్పారు. ట్రంప్ తన తొలి పదవీకాలంలో కిమ్ తో చర్చలు జరిపిన సంగతి తెలిసిందే.

పోక్సో కేసులో మాజీ సీఎంకు ఊరట

అక్షర విజేత, హైదరాబాద్:

మానసిక సమస్యలు ఎదుర్కొంటున్న 17 ఏళ్ల బాలికపై కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి యడియూరప్ప లైంగిక దాడికి పాల్పడ్డారనే ఆరోపణలు గతంలో వచ్చాయి. ఈ ఘటనలో ఆయనపై పోక్సో కేసు నమోదయింది. మార్చి 15వ తేదీన పోక్సో కేసు విచారణకు హాజరు కావాలంటూ ఆయనను ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఆదేశించింది. దీనిపై ఆయన కర్ణాటక హైకోర్టును ఆశ్రయించారు. ఆయన పిటిషన్ ను విచారించిన హైకోర్టు ఫాస్ట్ ట్రాక్ కోర్టు సమన్లను నిలిపివేసింది. ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఆదేశాలపై స్టే విధించింది. కేసు వివరాల్లోకి వెళితే%%% ఓ మోసం కేసులో సాయం చేయాలంటూ బాధితురాలు, ఆమె తల్లి గత ఏడాది ఫిబ్రవరి 2న యడియూరప్పను కలిశారు. ఆ సమయంలో తన కుమార్తెను యడియూరప్ప బలవంతంగా గదిలోకి లాక్కెళ్లి లైంగిక దాడికి పాల్పడ్డారని బాధితురాలి తల్లి ఫిర్యాదు చేశారు. దీంతో, ఆయనపై పోక్సో కేసును నమోదు చేశారు. అయితే ఆయనపై వచ్చిన ఆరోపణలను యడియూరప్ప కార్యాలయం ఖండించింది. గతంలో కూడా ఫిర్యాదుదారు పులువురిపై ఇలాంటి ఆరోపణలే చేశారని పేర్కొంది.

ఉమామహేశ్వర సేవా సమితి ఆధ్వర్యంలో గోటి అక్షింతల శోభాయాత్ర

ఉమామహేశ్వర సేవా సమితి అధ్యక్షులు ఆకుల సుభాష్

గణపురం మండలం ధర్మ రావు పేట ఉమా మహేశ్వర సేవ సమితి ఆధ్వర్యంలో మండలం 41రోజులు ఒక దిక్షలాగా గోటి అక్షింతల కార్యక్రమం పూర్తిచేసుకుంది.ధర్మ రావు పేట గ్రామంలో గోటి అక్షంతల శోభయాత్ర శనివారంఉదయం 08 గంటలకు ప్రారంభం కానుంది. ఈ మహాకార్యక్రమంలొభాగస్వాములుగా జయశంకర్ భూపాలపల్లి, సమ్మక్క సారాలమ్మ ములుగు రెండు జిల్లాల సేవకులు దాదాపు రెండు వందల మందితో గోటి ఆక్సింతల యజ్ఞం పూర్తి చేసినందుకు వారందరికీ పేరుపేరునా ప్రేమ పూర్వక అభినందనలు తెలుపుతూ వారికి ఆ భద్రాచల సీతారాముల ఆశీస్సులు ఉండాలని ఈ రెండు జిల్లాల ప్రజలు పాడిపంటలతో ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగాకోరుకుంటున్నామని శ్రీ ఉమా మహేశ్వర సేవ సమితి అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజు తెలపడం జరిగింది . ఈ శోభాయాత్రలో ప్రజలు పాలకులు అధికారులు నాయకులు స్వచ్ఛందంగా పాల్గొనగలరని శ్రీ ఉమామహేశ్వర సేవా సమితి ఇదే మా పిలుపుగా అందరిని ఆహ్వానిస్తున్నామని తెలిపారు.

ఇక కోనేటి రాయుని పాదాలను కోనేటి నీటి తో కడిగి.....హరునకు కూడా కోనేరు జలంతో అభిషేకం చేయడమే..ఆరోజునే ఆలయానికి పరిపూర్ణత!

మరింగంటి రామచంద్రాచార్యులు....

అక్షరవిజేత మామిడ:

పవిత్ర గోదావరి నదీ తీరానికి సమీపాన ఆనుకుని వున్న గ్రామాల్లో పొనకంటి లోని ప్రాచీన పుణ్య క్షేత్రం గోదా సమేత మహాలక్ష్మి వేంకటేశ్వరాలయం మరియు ఇటీవల జీర్ణోద్ధరణ జరిగి పున:ప్రతిష్టాపన జరిగిన పురాతన శివాలయం,హరిహరులు కొలువైవుండి నిత్య ఆరాధనల తో భక్తుల కొంగు బంగారమై విలసిల్లుతుండగా గ్రామానికి పూర్ణత్వం చేకూరింది...గతం లో కోనేరు వున్న ప్రాంతాన్ని అప్పటి పరిస్థితుల రీత్యా పూడ్చి వేయడం జరిగినది. ఇపుడు తిరిగి అదే స్థానం లో యథాతథం గా కోనేటిని తిరిగి బయటకు తీయాలనేది ఊరి ప్రజల ప్రబలమైన ఆకాంక్ష. ఈ సందర్భం గా వేంకటేశ్వర ఆలయ ప్రధానార్చకులు రామచంద్రాచార్యులు తమ మనోగతాన్ని అక్షరవిజేత తో పంచుకుని శ్రీవారి ఆలయాన్ని జీర్ణోద్ధరణ చేసి నేటికి ఇరవై సంవత్సరాలు పూర్తి అయినది.రాజగోపురం మరియు సుదర్శన చక్ర ప్రతిష్టాపన ఇటీవల వైభవం గా జరిగినది.అదే ఉత్సాహంతో ఉన్న గ్రామ ప్రజలు,భక్తులు, యువకులు,నాయకులు ముందుకొచ్చి కోనేటిని వెలికి తీస్తేనే ఆలయానికి పరిపూర్ణత్వం చేకూరుతుందని పొనకంటి మహా పుణ్యక్షేత్రంగా మారుతుందని అన్నారు. ఇంకా ఆయన మాట్లాడుతూ... భగవంతుడు తనని నమ్మి ఆరాధించే భక్తులు ఆపదల పాలైనపుడు దివి నుండి భువికి దిగి వచ్చి కాపాడిన సంఘటనలు కోకల్లలు. ఇందుకు సర్వస్య శరణాగతి చేసి విముక్తి పొందిన గజేంద్ర మోక్షం చక్కటి ఉదాహరణ.ఎనిమిది పదుల ముదిమి సమీపిస్తున్నా గానీ ఇంకా ఉత్సాహంగా ఉండి ఆయన ధర్మపత్ని రమాదేవి,కుమారుడు విజయసారథి లతో కలిసి శ్రీ హరి సేవలో నిత్యార్చన చేస్తూ వున్నారు. మొన్నటి రోజున సుమారు నలభై అయిదు అడుగుల ఎత్తున రాజ గోపురం పై కలశ యంత్ర ప్రతిష్టాపన మరియు సుమారు ముప్పది అయిదు అడుగుల ఆలయ గోపురం పైన నిలబడి సుదర్శన చక్ర యంత్ర ప్రతిష్టాపన చేయడం అందరి దృష్టినీ ఆకర్షించింది. ఆలయాలకు వచ్చే యువత మరియు భక్తులు సాంప్రదాయ వస్త్రాలంకరణ తో వచ్చిపుడు సనాతన ధర్మానికి ప్రతిరూపాలుగా కనపడతారని,ఆలయాల వారు వైభవం మరింత ఇనుమడింప చేస్తుందని తెలియజేశారు.

శ్రీ నల్లపోచమ్మ కాలనీలో ఘనంగా హోలీ సంబరాలు

అక్షరవిజేత, పాపన్నపేట

మెదక్ పట్టణంలోని శ్రీ నల్లపోచమ్మ కాలనీలో శుక్రవారం హోళి సంబరాలు అత్యంత ఘనంగా జరిగాయి. హోలీరంగకేళి.. అంటూ యువకులు ,పెద్దలు ,మహిళలు, వయస్సుతో తారతమ్యం లేకుండా రంగులు చల్లుకుంటూ హోలీని ఘనంగా నిర్వహించారు. ఆనందోత్సవాల మధ్య డప్పు చప్పుళ్లు, యువకుల కేరింతలు, డ్యాన్సులు చేసుకుంటూ యువత హోలీ సంబరాలను అంబరానికి అంటేలా జరుపుకున్నారు. ఒకరికొకరు రంగులు చల్లుకుంటూ ప్రేమ ,ఆప్యాయతలను పంచుకుంటూ ఆలింగనం చేసుకుంటూ ,ఆనందాన్ని వ్యక్తం చేశారు. శ్రీ నల్లపోచమ్మ కాలనీ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో హోలీ పర్వదినాన్ని అత్యంత వైభవంగా జరుపుకున్నారు.హోళి వేడుకల్లో కాలనీ ప్రతినిధులు కల్లేటి సంగమేశ్వర్, కొత్త వంశీకృష్ణ,శ్రవణ్,అనిల్ గౌడ్,వడ్ల ప్రవీణ్, మార్గంప్రదీప్,సందీప్,

నాయికోటిసుధాకర్, తదితర కాలనీసభ్యులు,యువకులు,తదితరులు పెద్దఎత్తున హోలీ సెలబ్రేషన్ లో పాల్గొన్నారు.

జ్ఞాన సరస్వతి ఆలయంలో పౌర్ణమి ప్రత్యేక పూజలు

-పోటెత్తిన భక్తులు

-అమ్మవారికి అభిషేకాలు ప్రత్యేక పూజలు

-ఘనంగా ఆలయంలో హోలీ వేడుకలు

అక్షర విజేత,చొప్పదండి:

చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించగా భక్తులు అమ్మవారిని దర్శించుకోవడానికి పోటెత్తారు. ఈ మేరకు ఉదయం అమ్మవారికి అభిషేకాల అనంతరం ఆలయ అర్చకులు సింహాచలం జగన్మోహన్ స్వామి శ్రీ భాష్యం నవీన్ కుమారులు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు అమ్మవారిని సాంప్రదాయబద్ధంగా అలంకరించి పూజా కార్యక్రమాలను నిర్వహించారు మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులైనారు అనంతరం అమ్మ వారు పల్లకి పైన ఆసీనులు కాగా అశేష భక్తజన సంద్రంలో అమ్మవారి పల్లకి సేవ కొనసాగింది అమ్మవారి సేవలను కొనియాడుతూ పాడిన పాటలు మారుమోగగా ఆలయం చుట్టూ పల్లకి సేవ అంగరంగ వైభవంగా నిర్వహించారు అనంతరం ఆలయంలో అమ్మవారికి ఉంజాల్ సేవ నిర్వహించగా అమ్మవారి పాటలను పాడుతూ భక్తిశ్రద్ధల మధ్య ఆలయం మార్మోగింది జ్ఞాన సరస్వతి మాతాకీ జై లక్ష్మీ మాతాకీ జై లలితాదేవి మాతాకీ జై అంటూ భక్తులు అమ్మవారి కృపకు పాత్రులైనారు అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు సింహాచలం జై హనుమాన్ స్వామి శ్రీ భాష్యం నవీన్ కుమార్లు భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేసి ఆశీర్వచనాలను అందించారు అనంతరం అన్న ప్రసాదాలను భక్తులు స్వీకరించారు ఈ సందర్భంగా జ్ఞాన సరస్వతి సేవాదళ్ ఆధ్వర్యంలో హోలీ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు పసుపు కుంకుమలతో ఒకరికొకరు ముఖానికి పెట్టుకుంటూ ఆనందాలను పొందారు ఈ సందర్భంగా ప్రముఖ గాయకులు గడ్డం రమేష్ వడ్లూరు సుధాకర్ ఆలపించిన పాటలు భక్తులను ఆకట్టుకున్నాయి వారిని ఆలయ అర్చకులు ప్రత్యేకంగా అభినందించి ఆశీర్వచనాలను అందించారు

శ్రీ పట్టాభి సీతారామచంద్ర స్వామికి మోదుగ పూల అలంకరణ

అక్షర విజేత,గణపురం

గణపురం మండల కేంద్రంలోని శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి దేవాలయంలో హోలీ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం స్వామివారికి ఆలయ కమిటీ సభ్యులచే ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.పూజా కార్యక్రమంలో స్వామికి మోదుగు పూలతో మల్లెపూలతో తులసీ దళాలతో, మందార పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించడం జరిగింది. ఆలయ కమిటీ అధ్యక్షులు మాట్లాడుతూ గణపురం శ్రీరామ భక్త మహాశయులకు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పూజా కార్యక్రమం అనంతరం ఆలయ అర్చకులు ముసునూరి నరేష్ కమిటీ సభ్యులకు, భక్తులకు ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలు అందజేశారు.

కోటగుళ్ళ గణపేశ్వరునికి మోదుగ పూలతో ప్రత్యేక అలంకరణ

అక్షర విజేత, గణపురం

గణపురం మండల కేంద్రంలోనికాకతీయుల కళాక్షేత్రం శ్రీభవానీసహితగణపేశ్వరాలయం కోటగుళ్ల లో హెరీలీ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం మోదుగా తీగ దారి పూలతో స్వామివారిని కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా అలంకరించారు. మోదుగు పూలతో అలంకరించడం గత 13 సంవత్సరాలుగా ఆనవాయితీగా వస్తుంది అలంకరణ కార్యక్రమానికి ముందు ఆలయ ప్రాంగణంలోని గణపతి, నందీశ్వరుడు నాగదేవునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు భక్తులకు తీర్థ ప్రసాదాలను ఆశీర్వచనాలను అందజేశారు. హెూలీ పండుగ పర్వదినం సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.

మోమిన్పేట్ మండల్ ఎంకేపల్లి గ్రామంలో ఘనంగా హెూలీ సంబరాలు

అక్షర విజేత మోమిన్పేట్

మోమిన్ పెట్ మండలం ఎంకేపల్లి గ్రామంలో శుక్రవారం హెూలీ సంబరాలు అత్యంత ఘనంగా జరిగాయి పెద్దలు చిన్నలు మహిళలు వయస్సుతో తారతమ్యం లేకుండా రంగులు చల్లుకుంటూ హెూలీని ఘనంగా నిర్వహించుకున్నారు

తల్లిని హతమార్చిన కూతురు అల్లుడు

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :

తమ ఇంటి విషయాలలో జోక్యం చేసుకుంటు తమకు ఇబ్బందిగా మారిందని, అన్నింటికీ అడ్డుగా వస్తుందని భావించినా కూతురు భర్తతో కలిసి హతమార్చినట్లు నార్త్ రూరల్ సిఐ శ్రీనివాసు తెలిపారు. శుక్రవారం నార్త్ రూరల్ సిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 300 క్వార్టర్స్ నాగారంకు చెందిన మృతురాలు విజయలక్ష్మి గత నాలుగు సంవత్సరాలుగా కూతురు సౌందర్య ఇంట్లో నివసిస్తుంది. తల్లి తమ ఇంటి విషయాలలో అన్నింటికీ అడ్డుగా వస్తుందని భావించినా కూతురు , అల్లుడు ఎలాగైనా ఆమె అడ్డు తొలగించుకోవాలని భావించి ఈ నెల 12న రాత్రి సమయంలో ఆమె ముఖంపై దిండుతో నొక్కి గొంతును చేతులతో పిసికి హత్యకు పాల్పడినట్లు తెలిపారు. స్థానికుల సమాచారం మేరకు అనుమానస్పదంగా కేసు నమోదు చేసుకున్న పోలీసులు సౌందర్య, రమేష్ లను విచారించగా హత్యకు పాల్పడినట్లు తేలడంతో ఈ నెల 14న వారిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. నిందితులను చకచక్యంగా పట్టుకున్న నార్త్ రూరల్ సీఐ బి.శ్రీనివాసుకి, టౌన్-5 ఎస్ఐ ఎం.గంగాధర్ లకు నిజామాబాద్ ఏసిపి అబినందనలు తెలిపారు.

జాతీయ పసుపు బోర్డు కార్యదర్శికి సన్మానం

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :

జాతీయ పసుపు బోర్డు కార్యదర్శి ఐఏఎస్ అధికారిణి భవానిశ్రీ శుక్రవారం నిజామాబాద్ కు మొట్టమొదటి సారిగా అధికారిక పర్యటన కు వచ్చిన సందర్భంగా తెలంగాణా ఆల్ పెన్షనర్స్,రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ నిజామాబాద్ జిల్లా మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించింది. నిజామాబాద్ పసుపు రైతుల చిరకాల కోరిక రైతుల ఆకాంక్షకు అనుగుణంగా జిల్లాలో పసుపు బోర్డు ఏర్పాటు చేయటం ఎంతో సంతోషకరమని,రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలని,పసుపునకు కనీస మద్దతు ధర కల్పించేందుకు కృషి చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. సెక్రటరీని కలిసిన వారిలో జిల్లా అధ్యక్షులు రామ్మోహన్ రావు,ఈవియల్ నారాయణ,ఎస్.ప్రసాదరావు,లక్ష్మీనారాయణ లావు వీరయ్యడి చక్రపాణి హార్టికల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్ (హైదరాబాద్) తదితరులు ఉన్నారు.

బాల్కొండ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

అక్షర విజేత బాల్కొండ

బాల్కొండ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం మాజీమంత్రి, స్థానిక శాసనసభ్యులు వేముల ప్రశాంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. అనంతరం రక్తదాన శిబిరం జరిగింది. మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు ప్రవీణ్ రెడ్డి, నాయకులు దాసరి వెంకటేష్, నాగభూషణం, రామరాజు గౌడ్, షాహిద్, సయ్యద్ ఫయాజ్ అలీ, సాగర్ యాదవ్, ప్రసాద్ గౌడ్, మండల గంగారం, సూరజ్ రెడ్డి, ప్రసాద్ రావు, కొండా అశోక్, గోవర్ధన్ గౌడ్, గాండ్ల రాజేష్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

హెూలీ చిన్నారుల ఆనంద కేళి

అక్షరవిజేత మామడ:

మండలం లోని పొన్కల్ గ్రామ శ్రీ సాయి అప్పర్ ప్రైమరీ స్కూల్ మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో ప్రత్యేకించి సహజ సిద్ధ రంగులతో పాఠశాల ఆవరణలో కార్యక్రమం ఏర్పాటు చేసి చిన్నారుల పరస్పరం రంగులు పూసుకుంటూ కేరింతలతో ఆడి పాడి పండగ చేసుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సిలివేరి అశోక్ మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం లాగే తమ పాఠశాల ఆవరణలో ప్రశాంత వాతావరణం లో చిన్నారుల ఆరోగ్యానికి హానిచేసే రసాయనాలు లేని సహజమైన రంగులతో విద్యార్థినీ విద్యార్థులు కేరింతలు కొడుతూ రంగులు ఆడటం తమకు కూడా సంతోషం కలిగిస్తుందని,చిన్నారుల ఆనందమే తమకు ప్రత్యేకమైన పండగ లాగా భావిస్తామని తెలిపారు.వారి భవిష్యత్ కూడా హరివిల్లు మాదిరి రంగులమయం గా వుండాలనే తమ కోరిక అని వివరించారు. ఈ రంగుల వేడుకలో పాఠశాల ఉప ప్రధానోపాధ్యాయులు తాళ్ళపెల్లి శేఖర్ ఉపాధ్యాయ,ఉపాధ్యాయిని బృందం మరియు విద్యార్థినీ, విద్యార్థులతో పాటు పాఠశాల సిబ్బంది ఉల్లాసంగా ఉత్సాహం గా పాల్గొన్నారు.

ఘనంగా బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

అక్షరవిజేత,ఏర్గట్ల:

మాజీ మంత్రివర్యులు బాల్కొండ శాసనసభ్యులు వేముల ప్రశాంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు మండల టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. నాయకులు ,కార్యకర్తలు, పార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి లాంగ్ లైవ్ విపిఆర్ అంటూ సంబరాలు చేశారు. ఒకరికొకరు కేక్ తినిపించుకొని ప్రశాంత్ రెడ్డి జీవితంలో ఇంకా ఎన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రూ.50 వేల ఎల్ఓసి అందజేసిన మాజీ మంత్రి,ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి

అక్షర విజేత బాల్కొండ

బాల్కొండ నియోజకవర్గం బాల్కొండ మండల కేంద్రానికి చెందిన మహమ్మద్ ఫత్తె అహ్మద్ కాలు ఇన్ఫెక్షన్ సోకి సర్జరీ అవసరం ఉండటంతో స్థానిక ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా హైదరాబాద్ లోని నిమ్స్ హాస్పిటల్ లో కాలు ఆపరేషన్ కొరకు 50 వేల రూపాయల ఎల్ వో సి మంజూరు చేయించారు....ఎల్ఓసి కాపీ ని సంబంధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే ఈ రోజు హైదరాబాద్ లో అందజేశారు. నిరుపేదలమైన ఆపరేషన్ కొరకు 50 వేల ఎల్ఓసి ఎమ్మెల్యే గారు మంజూరు చేశారని, ప్రశాంత్ రెడ్డి గారి మేలు మర్చి పోలేమని, జీవితాంతం ఆయనకు రుణపడి ఉంటామని బాధిత కుటుంబ సభ్యులు ఈ సందర్భంగా తెలియజేసారు

ప్రముఖ చాయ చిత్రకారుడు పిట్ల రాముకు సన్మానం

అక్షర విజేత,ఏర్గట్ల:

వేదాంత జ్ఞాన సభల నిర్వహణలో భాగంగా మలయాళ స్వామి భక్త సమాజం మరియు 99వ సనాతన వేదాంత జ్ఞానసభ లు ఈనెల 10.11 .12 తేదీలలో మూడు రోజుల పాటు ముంబై లోని జాంబురి మైదానంలో ఘనంగా నిర్వహించారు.అందులో భాగంగా ఏర్గట్ల మండల కేంద్రంకు చెందిన ప్రముఖ ఛాయాచిత్రకారుడు పిట్ల రామును వ్యాసా శ్రమ వ్యాస పీఠాధిపతులు పూజ్య పరిపూర్ణనందగిరి స్వాముల చేతుల మీదుగా సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఛాయా చిత్రకారుడు రాము మాట్లాడుతూనాకు సన్మానం దొరకడం అదృష్టం గా భావిస్తున్నాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఠాధిపతులతో పాటు భక్త సమాజం పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ దిష్టి బొమ్మ దగ్ధం

అక్షర విజేత నందిపేట్ :

నిజామాబాద్ జిల్లా నందిపేట్ మండల కేంద్రం లో ఈరోజు భారత రాష్ట్ర సమితి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు జిల్లా పార్టీ అధ్యక్షులు జీవన్ రెడ్డి సూచన మేరకు నందిపేట్ మండల భారత రాష్ట్ర సమితి పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రంలో నిరంకుశ పరిపాలన కొనసాగిస్తూ ప్రశ్నించిన వారిపై దాడులు చేస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం నిరంకుశ వైఖరిని నిరసిస్తూ రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది. సంవత్సర కాలంగా రైతుబంధువేయక రెండు పంటలు గడిచిపోయిన రుణమాఫీ చేయక ఒకవైపు రైతులు ఇబ్బంది పడుతూ ఉంటే సాగునీరు ఇవ్వక పంటలు ఎండ కొడుతూ కళ్ళల్లో విషాదం నింపి అన్నం పెట్టే రైతన్నకు హరిగోశ పెడుతున్నారు దీనిపైన ప్రశ్నించిన మాజీ మంత్రివర్యులు ప్రస్తుత ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి ని అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేయడం రాజ్యాంగ విరుద్ధమని శాసనసభ నియమాలను తుంగలో తొక్కి అరాచక పాలనను సాగిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి ఇప్పటికైనా బుద్ధి వచ్చి సక్రమ మార్గంలో నడవాలని ఓటుకు నోటు కేసులో అడ్డంగా దొరికి బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేసి కుట్రలు కుతంత్రాలు అబద్ధపు హామీలతో సంపాదించిన తన ముఖ్యమంత్రి పదవికి గ్యారెంటీ లేని రేవంత్ రెడ్డి ఆరు గ్యారెంటీలు అమలు చేయడం కుదరదని ప్రజలు తెలుసుకున్నారని రాహుల్ గాంధీ అపాయింట్మెంట్ కూడా దొరకని వ్యక్తి ముఖ్యమంత్రి రాష్ట్రాన్ని దోచుకోవడంలో బిజీగా ఉన్నాడని జిల్లా పరిషత్ అధ్యక్షుడు దాదన్న గారి విట్టల్ రావు నందిపేట్ మండల పార్టీ అధ్యక్షుడు మచ్చర్ల సాగర్ జిల్లా మానిటరింగ్ కమిటీ డైరెక్టర్ వెల్మల్ రాజన్న సీనియర్ నాయకులు బాలగంగాధర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నందిపేట్ ఉపసర్పంచ్ భరత్ సయ్యద్ హుస్సేన్ హుస్సావుద్దీన్ మాజీ ఎంపిటిసి మోహన్ మాజీ సర్పంచ్ రామారావు వార్డు మెంబర్లు రాజేందర్ గంగాధర్ ఎస్ వి సతీష్ పాషా గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీనివాస్ ఉప్పరి భూమేష్ దారం సురేష్ రాజశేఖర్ దర్వాడి అశోక్ తాటికాయల సాగర్ నరేష్ రంజిత్ ప్రసాద్ మోహన్ తదితరులు పాల్గొన్నారు

ప్రశాంత వాతావరణంలో హోలీ మహోత్సవ వేడుకలు

అక్షర విజేత గరిడేపల్లి

మండలంలో అన్ని గ్రామాలలో హోలీ మహోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కుల మతాలకు అతీతంగా చిన్న పెద్ద బేధం లేకుండా ప్రశాంత వాతావరణం లో ఒకరినొకరు రంగులు చల్లుకుంటూ ఆనందోత్సవాలతో సాంప్రదాయ పద్ధతిలో హోలీ పండుగ జరుపుకున్నారు. చెడు పై మంచి విజయం సాధించిన సందర్భంగా జరుపుకే హోలీ పండుగ రోజున గరిడేపల్లి లో గుండాలమ్మ తల్లి దేవాలయం వద్ద అమ్మవారికి మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి ఒక్కరు మంచిని గుర్తించి మానవత విలువలను కాపాడే విధంగా ఒకరిని ఒకరు గౌరవించి ప్రేమను రాగాలతో శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో యువకులు పెద్దలు మహిళలు పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం పోరు యాత్ర

అక్షర విజేత గరిడేపల్లి

గరిడేపల్లి లో శుక్రవారం సిపిఎం పార్టీ మండల జనరల్ బాడీ సమావేశం కీతవారిగూడెం గ్రామంలో జుట్టుకొండ కలమ్మ అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమాన్ని నిర్దేశించి సిపిఎం మండల కార్యదర్శి ఎస్ కే యాకూబ్ మాట్లాడుతూ ఎన్నికల ముందు ఈ ప్రభుత్వం ప్రజలకు హామీలు ఇచ్చి అమలు చేయలేదని వీటి పరిష్కారం కోసం నేటి నుండి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మండలంలో అన్ని గ్రామాల్లో ఇంటింటికి సిపిఎం పేరుతో పోయి సమస్యల పరిష్కారం కోసం ప్రయత్నం చేయనున్నట్టు మండల కార్యదర్శి యాకూబ్ అన్నారు ఈ ప్రభుత్వం ఎన్నికల ముందు కళ్యాణ్ లక్ష్మి తో పాటు తులం బంగారం ఇస్తామని ప్రతి పేదవాడికి ఆత్మ భరోసా పేరుతో సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇస్తానని హామీ ఇచ్చి దీనితోపాటు కొత్త రేషన్ కార్డులు కూడా ఇవ్వడం లేదని పెన్షన్ల ఊసే ఎత్తటం లేదని రుణమాఫీ కూడా కాలేదని ఉచిత గ్యాస్ లేదని ఈ సమస్యలపై సిపిఎం పార్టీ లిల్లు సర్వే చేసి ముందుగా గ్రామపంచాయతీ కార్యాలయం ముందు గ్రామ అధికారులకు వినతి పత్రం ఇచ్చి తద్వారా తాసిల్దార్ కి ఇవ్వనున్నట్లు యాకూబ్ తెలిపారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తుమ్మల సైదయ్య దోసపాటి బిక్షం బి శ్రీనివాస్ కేనాల సోమయ్య అంబటి బిక్షం మాజీ సర్పంచ్ యామగాని వెంకటేశ్వర్లు భోగిల్లో అర్జున్ రాయిరాలా శ్రీనివాస్ మండవ నారాయణ అంబటి బిక్షం పటాన్ మై వెళ్లి జుట్టు కొండ కలమ్మ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

కాముని పౌర్ణమి సందర్భంగా బగలాముఖి శక్తిపీఠంలో ప్రత్యేక పూజలు!

బగలాముఖి ట్రస్ట్ సభ్యులు జిన్నారం పెద్దగోని శివకుమార్ గౌడ్. !!

అక్షర విజేత ,శివంపేట.

శివంపేట మండల కేంద్రంలోని శ్రీ భగలాముఖి శక్తిపీఠం దేవాలయంలో కాముని పౌర్ణమి సందర్భంగా శ్రీ భగలాముఖి అమ్మవారి ఉపాసకులు శాస్తుల వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో బగలాముఖి ట్రస్ట్ సభ్యులు జిన్నారం పెద్దగోని శివకుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిపించారు. శ్రీ భగలాముఖి శక్తిపీఠం దేవాలయంలో హైకోర్టు సీనియర్ న్యాయవాది జిన్నారం శివకుమార్ గౌడ్ తల్లిదండ్రులు పెద్దగోని అంజమ్మ లింగయ్య గౌడ్ జ్ఞాపకార్థం అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బగలాముఖి శక్తిపీఠం ట్రస్ట్ సభ్యులు భారీ సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

జగదీశ్ రెడ్డి సస్పెన్షన్ ఎత్తివేయాలి..

గరిడేపల్లి బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యములో.. కాంగ్రెస్ ప్రభుత్వం, రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం!!
-గుగులోత్ కృష్ణా నాయక్...గరిడేపల్లి బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు,
-కడియం వెంకట్ రెడ్డి హుజూర్ నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్.

అక్షర విజేత గరిడేపల్లి

గౌరవ మాజీ మంత్రివర్యులు %ఉ% పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరియు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు,హుజూర్ నగర్ నియోజకవర్గ సమన్వయ కర్త ఒంటెద్దు నరసింహారెడ్డి ఆదేశాల మేరకు, ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ధి ప్రదాత మాజీ మంత్రివర్యులు, సూర్యాపేట ఎమ్మెల్యే శ్రీ.గుంటకండ్ల జగదీష్ రెడ్డి ఉద్దేశపూర్వకంగా అసెంబ్లీలో ప్రస్తుతం నడిచే సెషన్ సమావేశాల వరకు సస్పెండ్ చేసినందుకు నిరసనగా..రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వపు వైఖరిని తీవ్రంగా ఖండిస్తూ...ఈరోజు హుజూర్నగర్ నియోజకవర్గం పరిధిలోని గరిడేపల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యములో.. కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ దిష్టిబొమ్మ దగ్ధం చేసి నిరసన తెలపడం జరిగింది.అసెంబ్లీ సమావేశాలలో ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రశ్నిస్తున్న జగదీష్ రెడ్డిని సస్పెన్షన్ చేయడం అప్రజా స్వామికమని గూగులోత్ కృష్ణ నాయక్ అన్నారు.

తదనంతరం..ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. స్పష్టమైన కారణం లేకుండా జగదీశ్ రెడ్డిపై వేటు వేశారనీ ఇది హేయమైన చర్య అని అన్నారు.ప్రజా పాలన పేరుతో... రేవంత్ ప్రభుత్వం చేస్తున్న అప్రజాస్వామిక పనులను తీవ్రంగా ఖండిస్తున్నామని.. మాజీ మంత్రి జగదీశ్ రెడ్డిపై సస్పెన్షన్ ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. రైతుల, మహిళల, వృద్ధుల పక్షాన నిలదీసిన నేతపై సర్కార్ కుతంత్రపు చర్యలపై ఆగ్రహం వ్యక్తం చేసారు.జగదీశ్ రెడ్డి గొంతు నొక్కి ఏదో సాధిస్తామంటే అది సర్కార్ పిచ్చి ఆలోచన మాత్రమే అవుతుంది అన్నారు.తెలంగాణ సమాజం అంతా చూస్తోంది ప్రజాక్షేత్రంలో ప్రతిదానికీ ప్రభుత్వం సమాధానం చెప్పాల్సిందే అని ప్రశ్నించే గొంతులను అణిచివేయలేరన్నారు.

ఈ కార్యక్రమంలో.. హుజూర్నగర్ మాజీ జెడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి, సర్వారం పిఎసిఎస్ చైర్మన్ వీరంరెడ్డి శెంబిరెడ్డి,కీతవారిగూడెం మాజీ సర్పంచ్ కీత జ్యోతి రామారావు, మండల అధికార ప్రతినిధి రామ్ సైదులు, షేక్ అబ్దుల్ నబీ, కొత్తగూడెం మాజి ఎంపీటీసీ కడియం వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్ గాలి రామకృష్ణ, మాజీ సర్పంచ్ పేర బోయిన వెంకన్న, మాజీ సర్పంచ్ నకరికంటి ప్రసాద్, మాజీ సర్పంచ్ భాస్కర్, ఉప సర్పంచ్ సైదిరెడ్డి, మహమ్మద్ రాజమౌళి, గ్రామ శాఖ అధ్యక్షులు ప్రధాని సైదులు,మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ హేమ్ల నాయక్,

గ్రామ శాఖ అధ్యక్షులు వెంకటేశ్వర్లు చామకూరి అంజి, కానుగు నగేష్, షేక్ అజ్గర్, నరేందర్ నాయక్, పిఎసిఎస్ డైరెక్టర్ మంగళగిరి కృష్ణ,బీఆర్ఎస్ నాయకులు నట్టే సైదయ్య, ఉమ్మడి కృష్ణారెడ్డి, ఉమ్మడి నల్గొండ జిల్లా బీఆర్ఎస్ సోషల్ మీడియా సభ్యులు బచ్చలకూరి నాగశేఖర్, బీఆర్ఎస్ సోషల్ మీడియా సభ్యులు తోట బిక్షం, బీఆర్ఎస్ యూత్ నాయకులు సుందరయ్య, నిరంజన్, మరియు టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

గజ్వేల్ లో ఘనంగా హోలీ సంబరాలు

సంబరాలో పాల్గొన్న డిసిసి అధ్యక్షులు తూకుంట నర్సారెడ్డి

అక్షర విజేత గజ్వేల్:

గజ్వేల్ పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో శుక్రవారం గజ్వేల్ లో హోలీ సంబరాలు ఘనంగా నిర్వహించగా, ఈ కార్యక్రమంలో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూ%శీ%కుంట నర్సారెడ్డి పాల్గొన్నారు. గజ్వేల్ సమీకృత మార్కెట్లో ఆయన హోలీ సంబరాలు ప్రారంభించగా, పార్టీ నాయకులు, శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హోలీ సంబరాలు సంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పడుతున్నట్లు స్పష్టం చేశారు. చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరు సంతోషంగా ఈ సంబరాల్లో పాల్గొనడం ఆనవాయితీగా వస్తుండగా, గజ్వేల్ ప్రజలు, కార్యకర్తల మధ్య సంబరాలు జరుపుకోవడం సంతోషంగా ఉందని స్పష్టం చేశారు. హోలీ పండగ గజ్వేల్ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాములు గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కరుణాకర్ రెడ్డి, నర్సింహ రెడ్డి, డాక్టర్ వహీద్, యాదగిరి, మాజీ కౌన్సిలర్లు సుభాష్ చంద్రబోస్, నంగునూరు

సత్యనారాయణ, నక్క రేగొండ గౌడ్, రామచంద్ర చారి, నాయకులు జహీర్, రమేష్ గౌడ్, గు%శీ%టుకు శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, జగ్గయ్య గారి శేఖర్, నేత నాగరాజు, సురేష్, డప్పు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్ 3లో స్టేట్ టాపర్‌గా పాపన్నపేట అర్జున్ రెడ్డి

అక్షరవిజేత,పాపన్నపేట

సమస్తాన్ పాపన్నపేట కుకునూర్ అర్జున్ రెడ్డి గ్రూప్ 3 స్టేట్ టాపర్ గా నిలిచారు. మండల కేంద్రమైన పాపన్నపేట కుకునూరి శోభ- నరేందర్ రెడ్డి(గ్రంథాలయ లైబ్రరీయన్) ల తనయుడు మరోసారి తన సత్తా చాటాడు. ఇటీవల ప్రకటించిన గ్రూప్ 2 ఫలితాల్లో 18 వ ర్యాంక్ సాధించి ప్రతిభ చూపిన అర్జున్ రెడ్డి నేడు ప్రకటించిన గ్రూప్ 3 ఫలితాల్లో ఏకంగా స్టేట్ టాపరు గా నిలిచి సమస్థాన్ ఆణి ముత్యం గా నిలిచాడు. పలువురు ప్రముఖులు అర్జున్ రెడ్డి ని అభినందించారు.

ఎమ్మెల్సీగా ఏకగ్రీవంగా ఎన్నికైన దాసోజు శ్రావణ్ కుమార్‌కు శుభాకాంక్షలు

దాసోజు శ్రవణ్ కుమార్‌ను కలిసిన జొన్నల రవిశంకర్

అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

తెలంగాణ ఉద్యమ నేత, ప్రముఖ రాజకీయ విశ్లేషకులు దాసోజు శ్రవణ్ కుమార్ ఎమ్మెల్సీగా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా వికారాబాద్ బిఆర్ఎస్ యువ నాయకులు జొన్నల రవిశంకర్ శుక్రవారం ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీగా ఏకగ్రీవంగా ఎన్నికైన దాసోజు శ్రావణ్ కుమార్ ను జొన్నల రవిశంకర్ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ యువ నాయకులు జొన్నల రవిశంకర్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో ప్రవహిస్తున్న నది ప్రభావం లాంటిదని, ఆ ప్రవాహానికి ఎదురొడ్డి తట్టుకొని నిలిచి ఎమ్మెల్సీగా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం శుభపరిణామం అన్నారు. మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కేసిఆర్ తెలంగాణ ఉద్యమకారునికి ఎమ్మెల్సీ గా అవకాశం ఇవ్వడం సంతోషమని అన్నారు. బిఆర్ఎస్ పార్టీలో తెలంగాణ ఉద్యమకారులకు గౌరవం లభిస్తుందని, ఇతర పార్టీలలో తెలంగాణ ఉద్యమకారులను గుర్తించలేకపోయారని అన్నారు.



హోళీ సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

అక్షర విజేత... నారాయణపేట/ మక్తల్

మక్తల్ నియోజకవర్గ కేంద్రం స్థానిక ఎమ్మెల్యే నివాసంలో హోలీ సంబరాల్లో పాల్గొన్న మక్తల్ నియోజకవర్గ శాసన సభ్యులు డా వాకిటి శ్రీహరిఅనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మక్తల్ నియోజకవర్గ ప్రజలకు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఇట్టి హోలీ సంబరాల్లో మార్కెట్ వైస్ ఛైర్మెన్ గణేష్, స్థానిక మక్తల్ ఎస్ఐ భాగ్య లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కావలి తాయప్ప గుంతలి రవి , వాకిటి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పులిహోర ప్యాకెట్ ల పంపిణీ

అక్షర విజేత:రఘునాధపల్లి:

లయన్స్ క్లబ్ ఆఫ్ రఘునాథపల్లి స్టేషన్ జోనల్ చైర్మన్ కూరెల్లి ఉపేందర్ మనవరాలు జశ్విత జన్మదిన సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి స్థానిక క్లబ్ అధ్యక్షుడు కందుల అనిల్ కుమార్ అధ్యక్షత వహించగా స్థానిక బస్టాండ్ ఆవరణలో అవసరార్థులకు పులిహోర ప్యాకెట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూరెల్లి వేద కుమార్, కూరెల్లి వినయ్ కుమార్, క్లబ్బు పూర్వ అధ్యక్షులు పండి శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గల్ఫ్ ఏజెంట్ అనుమానాస్పద మృతి

-పోలీస్ దెబ్బలకే మృతి చెందాడని బంధువుల ఆరోపణ.

-అనారోగ్యంతోనే సంపత్ మృతి సిపి సాయి చైతన్య వెల్లడి

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :

నిజామాబాద్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో పెద్దపల్లి కి చెందిన గల్ఫ్ ఏజెంట్ సంపత్ మృతి అనుమానాస్పదంగా ఉండడంతో, పోలీసులు కొట్టిన దెబ్బలకే సంపత్ అనే యువకుడు మృతి చెందాడని బంధువులు ఆస్పత్రి లో ఆందోళనకు దిగారు. పెద్దపల్లి జిల్లాకు చెందిన సంపత్ అనే యువకుడు గల్ఫ్ దేశాలలో ఉద్యోగులు ఇప్పిస్తానని మోసం చేసిన ఫిర్యాదు పై పోలీసులు ఈనెల 12వ తేదీన అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు విచారణ నిమిత్తం విచక్షణ రహితంగా కొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయని బంధువుల ఆరోపించారు.. వెంటనే అతనిని జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. యువకుడు జిల్లా జనరల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న యువకుని బంధువులు ఆస్పత్రిలో ఆందోళనకు దిగారు. పోలీస్ దెబ్బలకే సంపత్ చనిపోయాడని ఆరోపిస్తూ ఆస్పత్రిలో నిరసన చేపట్టారు. బంధువుల ఆందోళనతో ఆస్పత్రిలో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. నిజామాబాద్ డిసిపి బస్వా రెడ్డి, ఏసిపి రాజా వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో భారీగా పోలీసులు మోహరించారు. సంపత్ మృతికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకునే వరకు ఆందోళన విరమించేది లేదని బంధువులు పోలీసులతో వాగ్వివాదానికి దిగారు. ఆందోళన కారులను సముదాయించేందుకు పోలీసులు చేసిన ప్రయత్నం విఫలమయ్యాయి.

అనారోగ్యంతోనే సంపత్ మృతి : సీపీసాయి చైతన్య

పోలీసు కస్టడీలో ఉన్న సంపత్ అనారోగ్యంతోనే మృతి చెందినట్లు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య స్పష్టం చేశారు. ఈ మేరకు శుక్రవారం ఆయన అధికారిక ప్రకటనలో పేర్కొన్నారు.పెద్దపల్లి జిల్లాకు చెందిన 32 సంవత్సరాల సంపత్ పోలీస్ కస్టడీలో మృతి చెందినట్లు వస్తున్న ఆరోపణలు నిజం కావని పోలీసులు కొట్టడంతోనే చనిపోయాడని కుటుంబ సభ్యులు ఆందోళన చేపట్టడంతో ఈ విషయమై సీపీ క్లారిటీ ఇచ్చారు. సంపత్ జగిత్యాలలో మ్యాన్పవర్ కన్సల్టెన్సీ నిర్వహించేవాడని ఆయన పేర్కొన్నారు. నిరుద్యోగ యువతను థాయ్‌లాండ్, మయన్మార్, లావోస్‌లకు పంపించి అక్కడ బానిసలుగా మార్చేవాడని చెప్పారు. మోసపోయిన బాధితుల ఫిర్యాదు మేరకు నిజామాబాద్లో కేసు నమోదు అయిందని వివరించారు. దీంతో నిందితుడిని అరెస్ట్ చేయగా.. కోర్టు రిమాండ్ విధించిందన్నారు. తదుపరి విచారణ నిమిత్తం తమ కస్టడీలోకి తీసుకున్నట్లు తెలిపారు.సంపత్ను ఈ నెల 12న పోలీస్ కస్టడీకి తీసుకున్నట్లు సీపీ వివరించారు. నిందితుడు తాను నేరం చేసినట్లు ఒప్పుకున్నాడని తెలిపారు. గురువారం విచారణ నిమిత్తం జగిత్యాలలోని కన్సల్టెన్సీకి తీసుకెళ్లి మధ్యవర్తుల సమక్షంలో నిందితుడి ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. ఈ ప్రక్రియ అంతా పారదర్శకంగా చేపట్టామని తెలిపారు.

30 గొర్రె పిల్లల సజీవ దహనం

అక్షర విజేత నారాయణపేట జిల్లా/ ఊట్కూర్

30 గొర్రె పిల్లల సజీవ దహనమైన ఘటన ఊట్కూర్ మండల శివారులో శుక్రవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది బాదితుల కథనం మేరకు.. గొర్రెల కాపరులు కుర్వ ఐలప్ప. తిప్పన. బలరాం.జన్నప్ప కొండప్పలకు చెందిన గొర్రె పిల్లలను కంచెలో ఉంచి కొద్ది దూరంలో గొర్రెలు కాస్తున్నారు. ఆ ప్రాంతంలో ఆకతాయిలు అగ్గి మంటలు పెట్టి వెళ్లి పారిపోయారు. దీంతో కంచే చుట్టు ఉన్న పొదలకు నిప్పు అంటుకొని 30 గొర్రెలు ముక్తివతపడ్డాయన్నారు

గ్రూప్3లో స్టేట్ టాపర్‌గా పాపన్నపేట అర్జున్ రెడ్డి

అర్జున్ ను అభినందించిన తల్లిదండ్రులు

అక్షరవిజేత,పాపన్నపేట

సమస్తాన్ పాపన్నపేట కుకునూర్ అర్జున్ రెడ్డి గ్రూప్ 3 స్టేట్ టాపర్ గా నిలిచారు. మండల కేంద్రమైన పాపన్నపేట కుకునూరి శోభ- నరేందర్ రెడ్డి(గ్రంథాలయ లైబ్రరీయన్) ల తనయుడు మరోసారి తన సత్తా చాటాడు. ఇటీవల ప్రకటించిన గ్రూప్ 2 ఫలితాల్లో 18 వ ర్యాంక్ సాధించి ప్రతిభ చూపిన అర్జున్ రెడ్డి నేడు ప్రకటించిన గ్రూప్ 3 ఫలితాల్లో ఏకంగా స్టేట్ టాపరు గా నిలిచి సమస్థాన్ ఆణి ముత్యం గా నిలిచాడు. పలువురు ప్రముఖులు అర్జున్ రెడ్డి ని అభినందించారు. అర్జున్ కు తల్లిదండ్రులు శోభ- నరేందర్ రెడ్డి లు స్వీట్స్ తినిపించి అభినందించారు.

నాగారం మున్సిపాలిటీ రాంపల్లి చౌరస్తాలో పిస్తా హౌస్ రెస్టారెంట్ ప్రారంభించిన మాజీ మంత్రి సీహెచ్.మల్లారెడ్డి,.

అక్షర విజేత మేడ్చల్ జిల్లా బ్యూరో

మేడ్చల్ నియోజకవర్గం నాగారం మున్సిపాలిటీ పరిధిలోని రాంపల్లి చౌరస్తాలో నూతనంగా ఏర్పాటు చేసిన పిస్తా హౌస్ రెస్టారెంట్ ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం జరిగింది. కార్యక్రమంలో పిస్తా హౌస్ రెస్టారెంట్ నిర్వాహకులు యాజమాన్యం ప్రారంభోత్సవానికి వచ్చిన ప్రముఖుల అందరికీ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొనడం జరిగింది.

హోలి కేళి రంగోళి రంగుల సంబరాలు

అక్షర విజేత,రాయికల్:

రాయికల్ పట్టణం మరియు మండలంలో హోలీ వేడుకలు సంతోష సంబరాలతో ఘనంగా జరిగాయి. చిన్నా,పెద్దా అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరూ రంగుల పండగలో మునిగిపోయారు. మహిళలు ఉత్సాహంగా పాల్గొని హోలీ సందడిని మరింత రంగుల మయం చేశారు. వీధి వీధిలో రంగుల పాటలు మారుమ్రోగాయి.పరస్పరం రంగులు చల్లుకుంటూ, ఆనందోత్సాహాలతో హోలీ ఆటలు ఆడారు. పిల్లలు రకరకాల రంగులతో ముద్దుగా ఆటలు ఆడుతుండగా, యువకులు రంగుల పిచికారీలతో రంగులు చల్లుతూ ఉత్సాహం చూపించారు.రాయికల్ అంతటా రంగుల హంగులతో పండగ సందడి నెలకొంది. హోలీ ఆనందాన్ని పంచుకుంటూ,అందరూ ఒకరినొకరు పలకరించుకుని పండగకు కొత్త శోభ తెచ్చారు. రంగుల మయమైన రాయికల్ హోలీ సంబరాలతో అంబరాన్నంటింది.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులకు గాయాలు

అక్షర విజయ గరిడేపల్లి

మండలంలోని అప్పన పేట గ్రామ శివవారిలో గురువారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులకు గాయాలైన సంఘటన జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నేరేడుచర్ల కు చెందిన పారేపల్లి శ్రీను, మహేందర్ లు వారి బైక్ పై నేరేడుచర్ల నుండి హుజూర్ నగర్ వెళుతుండగా.... ముందు వెళుతున్నా ట్రాక్టర్ డ్రైవర్ అకస్మాత్తుగా బ్రేక్ వేయడంతో వెనక వస్తున్నా బైకు ట్రాక్టర్ టక్కు కు వెనుక తగిలి బైక్ పై ఉన్న ఇరువురికి తలకు కాళ్ళు, చేతులపై గాయాలు అయ్యాయి. స్థానికుల సహాయంతో వారి ఇరువురిని 108 లో అంబులెన్స్ హుజూర్ నగర్ కు తరలించారు. బాధితులు శ్రీను మామ బత్తిని లక్ష్మి నర్సు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు యస్ ఐ చలిగంటి నరేష్ తెలిపారు.

ఆలయాలకు పాలకమండలిల ఏర్పాటుకు నోటిఫికేషన్ జారీకి దేవాదాయ శాఖ కసరత్తు

అక్షరవిజేత, పాపన్నపేట

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆలయాలకు పాలకమండళ్ల ను పూర్తిస్థాయిలో నియమించేందుకు ప్రభుత్వం ప్రక్రియ ను ప్రారంభించింది. ఈ ప్రక్రియలో ఆయా నియోజకవర్గాల శాసనసభ్యులను భాగం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. శాసనసభ్యులు సిఫారసు చేసిన వారికి ట్రస్ట్ బోర్డ్ నియామకాల్లో అవకాశం దక్కుతుంది. వార్షికఆదాయం రూ. రెండు లక్షల నుంచి, రూ కోటి ఆపైన ఆదాయం ఉన్న ఆలయాలకు పాలకమండళ్ళ ను ట్రస్ట్ బోర్డు కమిటీలను నియమిస్తారు. ప్రస్తుతం పాలక మండళ్లు లేని ఆలయాలతో పాటు రెండు, మూడు నెలల్లో గడువు మూసే వాటిని కూడా పరిగణలోకి తీసుకొని నూతన పాలకమండలి ల నియామకానికి నోటిఫికేషన్ జారీ చేయనున్నారు. దేవాలయం వార్షిక ఆదాయాన్ని బట్టి పాలకమండలి సభ్యుల సంఖ్య ఉంటుంది. రూ. రెండు లక్షల నుంచి రూ. 25 లక్షల ఆదాయం ఉంటే ఏడుగురు,రూ. 25 లక్షల నుంచి రూ. కోటి ఆపైన ఆదాయం ఉంటే 14 మంది సభ్యులు ఉంటారు. పాలక మండల్ల ఏర్పాటుకు అర్హత ఉన్న ఆలయాలు రాష్ట్రవ్యాప్తంగా 552 ఉన్నాయి. పాలకమండలి ల ఏర్పాటులో శాసనసభ్యులు అభిప్రాయాల్ని దేవాదాయ శాఖ సేకరిస్తుంది. ఈ మేరకు శాసనసభ్యులకు సైతం సమాచారం పంపించారు. ఈనెల 27 వరకు అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో శనివారం నుంచి 27వ తేదీ వరకు ఎమ్మెల్యేలతో సమావేశం కావాలని ప్రభుత్వం నిర్ణయించింది. పాలకమండలి కమిటీలు ఏర్పాటు చేయాల్సిన ఆలయాలను ఉమ్మడి జిల్లాల వారీగా ఈపాటికి గుర్తించారు. త్వరలో నోటిఫికేషన్ జారీ చేసి ఆలయాల్లో ఖాళీగా ఉన్న పాలకమండళ్ళను పూర్తిస్థాయిలో నియమించడానికి ప్రభుత్వం విస్తృత కసరత్తు చేస్తుంది.

ఘట్కేసర్ అంబేడ్కర్ కూడలి వద్ద బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బండారి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో భారీ నిరసన

అక్షర విజేత మేడ్చల్ జిల్లా బ్యూరో

మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని అంబేడ్కర్ కూడలి వద్ద శు క్రవారం నిర్వహించిన నిరసన కార్యక్రమం. అసెంబ్లీలో జగదీశ్వర్ రెడ్డిని సస్పెండుకు నిరసనగా మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బండారి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ పలుగుల మాధవ రెడ్డి హాజరయ్యారు.

ఈ సందర్భంగా బండారి శ్రీనివాస్ గౌడ్ మాధవ రెడ్డి మాట్లాడుతూ..

బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీ రామారావు పిలుపు మేరకు మాజీ మంత్రి మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి ఆదేశానుసారం మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టామని, నిన్న శాసనసభలో తెలంగాణ ఉద్యమకారుడు, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కోసం కేసీఆర్ కు వెన్ను దన్నుగా ఉండి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కోసం నిరంతరం కృషి చేసిన సీనియర్ శాసనసభ్యులు మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డిని రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీలు అమలు చేయాలి ప్రజలకు ఇచ్చిన హామీలను గుర్తు చేసి అడిగినందుకు, నియంతృత్వ కాంగ్రెస్ ప్రభుత్వం జగదీశ్వర్ రెడ్డిని అసెంబ్లీ నుండి సస్పెండ్ చేసింది. అందుకు నిరసనగా మున్సిపల్ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేయడం జరిగిందని అన్నారు. త్వరలో బిఆర్ఎస్ పార్టీ తరఫున ప్రజా పోరాటాలతో ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలను అమలుపరిచే విధంగా గ్రామాలలో మున్సిపాలిటిల్లో నెలకొన్న నీటి ఎద్దటిని ప్రజా సమస్యలపై త్వరలో పోరాటాలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని కాంగ్రెస్ పార్టీని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ మండల పార్టీ అధ్యక్షులు రమేష్, ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు బండారి ఆంజనేయులు గౌడ్, బేతాళ నర్సింగరావు, జహంగీర్, ఘట్కేసర్ సహకార బ్యాంకు డైరెక్టర్ రేసు లక్ష్మారెడ్డి మాజీ ఎంపీటీసీ మంకం రవి, కొంత సుధాకర్, మందాడి శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మారెడ్డి, కృపానిది, అన్ను భాయ్, ఖలీల్ ఆయుబ్ ఖాన్, పల్లె విజయ్ గౌడ్, రాజా చారి. భానుక నవీన్, సుధాకర్ సురేందర్ రెడ్డి, యాదగిరి, బుడిగె శ్రీనివాస్ గౌడ్, బోనాల నిఖిల్, ఎర్రోళ్ల సత్తి, భోగఅర్జున్, సభ రాజేష్ గౌడ్, లక్ష్మయ్య, నగేష్, సునీల్, మేడ్చల్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ సిరాజ్

బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు యువజన నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అనురాగ్ యూనివర్సిటీ వార్షిక దినోత్సవం 'సినర్జీ 2కే25'ని ఘనంగా నిర్వహించిన యూనివర్సిటీ

-విజయ్ దేవరకొండ బ్రాండ్ అంబాసిడర్ గా మొట్టమొదటి యూనివర్సిటీ

-చేతులు కలిపిన సినీ నటుడు విజయ్ దేవరకొండ

అక్షర విజేత మేడ్చల్ జిల్లా బ్యూరో

మేడ్చల్ జిల్లా పోచారం మున్సిపాలిటీ పరిధిలోని అనురాగ్ యూనివర్సిటీలో గురువారం రాత్రి యూనివర్సిటీ ఘనంగా నిర్వహించటం జరిగింది.

విజయ్ దేవరకొండ బ్రాండ్ అంబాసిడర్

అనురాగ్ యూనివర్సిటీ మొట్ట మొదటి పరిశ్రమ చొరవతో , తెలంగాణా యొక్క మొట్టమొదటి ప్రైవేట్ విశ్వవిద్యాలయం, అనురాగ్ విశ్వవిద్యాలయం, నటుడు విజయ్ దేవరకొండ చేతులు కలిపారు.అనురాగ్ విశ్వవిద్యాలయం యొక్క15వేల- బలమైన కుటుంబం ప్రతిష్టాత్మక వృద్ధి ప్రణాళికలను రచిస్తోంది.అనురాగ్ విశ్వవిద్యాలయం, తెలంగాణా యొక్క మొట్టమొదటి ప్రైవేట్ విశ్వవిద్యాలయం తన వార్షిక దినోత్సవం 'సినర్జీ 2కే25'ని గురువారం రాత్రి నగరంలోని వెంకటాపూర్‌లోని తన క్యాంపస్‌లో జరుపుకుంది.ఈ వేడుకకు సినీ నటుడు, యూత్ ఐకాన్ విజయ్ దేవరకొండ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విజయ్ దేవరకొండతో వైబ్రాన్స్ అనుభూతి చెందేందుకు విద్యార్థులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.మీ విశ్వవిద్యాలయం, దాని పనితీరు మరియు విజయాలు నన్ను ఎంతగానో ఆకట్టుకున్నాయి కాబట్టి నేను మీకు ప్రాతినిధ్యం వహించాలని నిర్ణయించుకున్నాను అని విజయ్ దేవరకొండ పది వేల మందికి పైగా గుమిగూడిన విద్యార్థులు హర్షధ్వానాల మధ్య ప్రకటించారు.నేను బయటి ప్రపంచానికి మీ బ్రాండ్ అంబాసిడర్‌గా ప్రాతినిధ్యం వహిస్తాను. అనురాగ్ యూనివర్శిటీ తెలంగాణకు గర్వకారణమని, ఇది రాష్ట్రంలోని మొట్టమొదటి ప్రైవేట్ విశ్వ విద్యాలయమని నటుడు ప్రకటించారు.మీ కలలను తెలుసుకోవడానికి, మీ ఆకాంక్షలను, మీ కథలను వినడానికి నేను ప్రతి సంవత్సరం ఇక్కడికి వస్తాను మరియు నేను మీ ప్రశ్నలను తీసుకుంటాను, నేను చేయగలిగిన విధంగా వాటికి సమాధానం ఇస్తాను. అర్జున్ రెడ్డిలో నటించినప్పుడు నేనెవరో ఎవరికీ తెలియదు. నాకు లభించిన ప్రేమ మద్దతు మీలాంటి విద్యార్థుల నుండి మాత్రమే. వారు నన్ను ఉత్సాహపరిచారు, నాకు మద్దతు ఇచ్చారు, ప్రోత్సహించారు. నాకు ఉన్న విద్యార్థుల అనుబంధాన్ని నేను మర్చిపోలేను. ఇప్పుడు మిమ్మల్ని ప్రోత్సహించడం, కొత్త శిఖరాలను అధిరోహించేలా ప్రేరేపించడం నా బాధ్యత అని ఆయన ప్రకటించారు.

మీకు ఎలాంటి కష్టాలు వచ్చినా మీరు వాటిని అధిగమించి ముందుకు వెళ్లాలని మీరందరూ నాకు వాగ్దానం చేయాలని నేను కోరుకుంటున్నాను, మీరు కష్టపడి కష్టపడతారు, మీ కలలను సాధిస్తారు. మీ తల్లిదండ్రులు మరియు అనురాగ్ విశ్వవిద్యాలయం మీ గురించి గర్వపడేలా మీరు చేయాలి. నేను యాక్టింగ్‌ని సీరియస్‌గా తీసుకున్నాను మరియు కెరీర్‌గా దృష్టి పెట్టాను మరియు మీ ప్రేమతో నటుడిగా మారగలిగాను. నేను చేయగలిగితే, మీరు కూడా చేయగలరు. నిర్భయమైన కలలు కనేవారిగా ఉండండి. మీరు మీ 100% ఇవ్వండి, ప్రపంచంలోని అత్యుత్తమమైనవి మీ వద్దకు వస్తాయి, అని ఆయన ప్రేక్షకులను ప్రేరేపించాడు, వారు గాలిలో ప్రతిధ్వనించే ఈలలు చీర్స్‌తో ప్రతిస్పందించారు.అనురాగ్ గ్రూప్ చైర్మన్ పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ విజయ్ దేవరకొండ తెలంగాణ ముద్దుబిడ్డ అని, యూత్ ఐకాన్ అని, కష్టానికి ప్రతీక అని అన్నారు. మీరందరూ ఆయనను స్ఫూర్తిగా తీసుకోవాలి. నటుడి ప్రయత్నాలన్నింటికి విద్యార్థులు సహకరిస్తారని ఆయన హామీ ఇచ్చారు. అనుభవజ్ఞుడైన విద్యావేత్త, శ్రీ రెడ్డి అనురాగ్ విశ్వవిద్యాలయాన్ని భారతీయ విద్యారంగంలో లెక్కించదగిన పేరుగా మార్చడంలో వాటాదారులందరి సహాయాన్ని కోరారు.యూనివర్శిటీ వైస్ ప్రెసిడెంట్ అనురాగ్ మాట్లాడుతూ, నటుడు యువకుడి హృదయ స్పందన, విజయవంతమైన హీరో, నిర్మాత, ఫ్యాషన్ బ్రాండ్ యజమాని, క్రీడా ఔత్సాహికుడు, వాలీబాల్ జట్టు సహ యజమాని

వివిధ మానవతా విలువలకు మద్దతు ఇస్తున్నాడు. ఆయన కొత్త ఆలోచనలు సంచలనాత్మక ఆవిష్కరణలను అన్వేషించడం పట్ల మక్కువ కలిగి ఉన్నాడు.అనురాగ్ విశ్వ విద్యాలయానికి ఇది ఒక స్మారక దశ 15 వేల మంది బలమైన అనురాగ్ కుటుంబంలోకి విజయ్ దేవరకొండను స్వాగతించడం ద్వారా, మేము కేవలం సినిమా ఐకాన్‌తో అనుబంధించడమే కాదు, అంకితభావం, కృషి మరియు శ్రేష్ఠతకు ప్రతీకగా చెప్పాడు.యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ అర్చన మంత్రి మాట్లాడుతూ.. నటుడు అనురాగ్ విశ్వవిద్యాలయం వలె శ్రేష్ఠత, వైవిధ్యం, జీవితం కోసం నేర్చుకోవడం, తాదాత్మ్య అపరిమితంగా ఉండటం వంటి అదే విలువలను పంచుకుంటారని వ్యాఖ్యానించారు.ఈ ప్రకటన సభకు పెద్ద ఆశ్చర్యం మరియు ఉత్సాహం కలిగించింది. ఇది పరిశ్రమ మొదటి చొరవ కాబట్టి ఎత్నిక్ వేర్‌లో కాలేజీ డే జరుపుకోవడంతో ప్రేక్షకులు రెట్టింపు ఆనందం పొందారు.

హైదరాబాద్ నుండి జాతీయ స్థాయికి విజయ్ ప్రయాణం అసంఖ్యాక యువ మనస్సుల ఆకాంక్షలను ప్రతిబింబిస్తుంది. యూనివర్శిటీతో అతని అనుబంధం నిస్సందేహంగా విద్యార్థులను పెద్దగా కలలు కనేలా మరియు గొప్పతనాన్ని సాధించడానికి నిస్సందేహంగా ప్రేరేపిస్తుంది వైస్ ఛాన్సలర్ అభిప్రాయపడ్డారు.ఆయనను మా బ్రాండ్ అంబాసిడర్‌గా కలిగి ఉన్నందుకు మేము గర్విస్తున్నాము మరియు ఈ భాగస్వామ్యం తీసుకువచ్చే సానుకూల ప్రభావం కోసం మేము ఎదురుచూస్తున్నాము, "అని అనురాగ్ విశ్వవిద్యాలయం యొక్క సీఈవో నీలిమ తెలిపారు.మన సొంత తెలుగు బ్యాండ్ ఎలిజియం ప్రేక్షకులను అలరించింది. విద్యార్థులు అధిక డెసిబుల్ సంగీతం మరియు నృత్యంలో మునిగిపోవడంతో జోష్ శక్తి ఆకాశాన్ని తాకింది.